ఐటీ ఆఫీస్ @ హైదరాబాద్

దిగ్గజ కంపెనీల రెండో పెద్ద కార్యాలయాలు ఇక్కడే

ఐటీ కారిడార్‌లో భారీగా పెరుగుతున్న సంస్థలు

మెరుగైన మౌలిక వసతులు, నిపుణులకు కేంద్రం

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): ప్రపంచ ఐటీ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఎంచుకుంటున్నాయి. సుస్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వానికి తోడు మెరుగైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూల వాతావరణం ఉండటంతో నగరానికి ప్రపంచ స్థాయి కంపెనీలు భారీ పెట్టుబడులతో క్యూ కట్టాయి. ఫలితంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణలో 9 ఏండ్లలోనే ఐటీ రంగ ముఖచిత్రమే మారిపోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన అమెజాన్.. హైదరాబాద్ కేంద్రంగా తమ అతి పెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. అంతేకాదు ఆపిల్, మెటా, క్వాల్‌కామ్, మైక్రాన్, నోవార్టిస్, మెడ్‌ట్రానిక్స్, ఉబెర్, సేల్స్‌ఫోర్స్, వన్‌ప్లస్, ఒప్పోతో పాటు మరిన్ని దిగ్గజ కంపెనీలు నగరంలో తమ రెండో అతి పెద్ద కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. దేశ ఐటీ రాజధానిగా ఉన్న బెంగళూరుతో పోటీ పడుతూ హైదరాబాద్ దూసుకెళ్తున్నది. నగరంలో ఉన్న అనుకూల పరిస్థితులతోనే దేశ, విదేశాలకు చెందిన కంపెనీలు భారీ పెట్టుబడులతో వస్తూ లక్షల మందికి ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో స్థానం పొందిన 20కి పైగా బహుళ జాతీయ కంపెనీలు (ఎంఎన్‌సీ) హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. దిగ్గజ కంపెనీలు నగరానికి వస్తుండటంతో ఐటీ ప్రాధాన్యాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదేండ్లకోసారి (2016, 2021లలో) ఐటీ పాలసీలను రూపొందించి సమర్థంగా అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

వారం వ్యవధిలోనే 5 కంపెనీలు

హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ఎక్కడో ఓచోట కొత్త కంపెనీల కార్యాలయాల ప్రారంభోత్సవాలు జరుగుతూనే ఉన్నాయి. వారం వ్యవధిలోనే 5 కంపెనీలు కొత్తగా తమ కార్యాలయాలను ప్రారంభించాయి. ఈ జాబితాలో దేశీయ కంపెనీ టైటాన్ స్మార్ట్ ల్యాబ్స్‌తో పాటు వయాసాట్ ఇంక్, లోకజ్ ఇంక్, ప్రాక్టెరా ఎడ్జ్, టైగర్ అనలిటిక్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలు ఆగస్టులో ఇక్కడ తమ కార్యాలయాలను ప్రారంభించాయి. ఇలా ప్రతి నెలా ఐటీ, ఐటీ ఆధారిత బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ)కంపెనీలు హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఎంచుకొంటున్నాయి. శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చూపుతుండటంతో కంపెనీలు నగరంపై మరింతగా ఆసక్తి చూపుతున్నాయంటున్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం

దేశంలో భౌగోళికంగా అత్యంత అనుకూలమైన, అనువైన ప్రాంతంగా హైదరాబాద్‌కు గుర్తింపు ఉన్నది. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నగరంలో మౌలిక వసతులకు కల్పనకు అధిక ప్రాధాన్యమిచ్చి, కొత్తగా 35 ఫ్లైఓవర్లు, లింక్‌రోడ్లు, అండర్‌పాస్‌లను నిర్మించింది. నిరంతర నాణ్యమైన విద్యుత్తు, 50 ఏండ్లకు సరిపడా మంచినీటికి కృష్ణా, గోదావరి నదుల నుంచి నీటి తరలించేందుకు పైప్‌లైన్ నెట్‌వర్క్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించింది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేసింది. ఇలా అనేక విభాగాల్లో బెంగళూరును హైదరాబాద్ వెనక్కి నెట్టినట్టు పలు నివేదికల్లో వెల్లడైంది. దీంతో హైదరాబాద్‌లో ఐటీ రంగంలో పుష్కలమైన అవకాశాలు లభిస్తున్నాయి. ఇదే విషయాన్ని మాన్‌స్టర్.కామ్ ఈ సందర్భంగా ఒక నివేదికలో వెల్లడించింది.

20 శాతం క్షీణించిన ఓఎన్‌జీసీ లాభం

రూ.10,216 కోట్లకు తగ్గుదల

న్యూఢిల్లీ, నవంబర్ 11: ఈ జూలై-సెప్టెంబర్‌లో చమురు ధరలతోపాటు ఉత్పత్తి సైతం తగ్గడంతో ప్రభుత్వ రంగ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) నికర లాభం 20 శాతం క్షీణించింది. రూ.10,216 కోట్లుగానే ఉన్నది. నిరుడు లాభం రూ.12,826 కోట్లు. ఏప్రిల్-జూన్‌లోనూ 34 శాతం తగ్గింది. గత ఏడాది జూలై-సెప్టెంబర్‌లో ఓఎన్‌జీసీ సగటున 95.50 డాలర్ల చొప్పున చమురు బ్యారల్‌ను విక్రయించగా, ఈసారి బ్యారల్‌కు 84.84 డాలర్లు మాత్రమే సంపాదించగలిగింది. ఏప్రిల్-జూన్‌లో 76.49 డాలర్లు ఆర్జించింది. చమురు ధరలు తగ్గడమే నికరలాభం క్షీణతకు ప్రధాన కారణమని ఓఎన్జీసీ డైరెక్టర్ (ఫైనాన్స్) పొమిలా జస్పాల్ చెప్పారు. చమురు, గ్యాస్ ఉత్పత్తి కూడా కొంత తగ్గిందన్నారు. అక్టోబర్-డిసెంబర్‌లో కేజీ బేసిన్‌లో ఒక ముఖ్య క్షేత్రం నుంచి ఉత్పత్తిని ప్రారంభించామని, దీంతో లాభాలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

ఆదాయం రూ.35,162 కోట్లు

ముగిసిన త్రైమాసికంలో ఓఎన్జీసీ స్థూల ఆదాయం కూడా 8.2 శాతం తగ్గి రూ.35,162 కోట్ల వద్ద నిలిచింది. చమురు ఉత్పత్తి 1.9 శాతం తగ్గుదలతో 4.54 మిలియన్ టన్నులు నమోదుకాగా, గ్యాస్ ఉత్పత్తి 3 శాతం క్షీణించి 5.01 బిలియన్ క్యూబిక్ మీటర్లకు చేరింది. కొన్ని చమురు, గ్యాస్ క్షేత్రాల్లో నిల్వలు అడుగంటుతున్నందున ఉత్పత్తి తగ్గిందని, ఈ క్షేత్రాల్లో వినూత్న డ్రిల్లింగ్ టెక్నిక్స్‌తో ఉత్పత్తి పెంచడానికి చర్యలు చేపట్టినట్టు సంస్థ జెస్పాల్ తెలిపారు. అలాగే కొన్ని ప్రాజెక్టుల అభివృద్ధి ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నదని, ఇది పూర్తయిన తర్వాత రానున్న త్రైమాసికాల్లో ఉత్పత్తి పెరుగుతుందన్నారు.

బీవోబీ ఎంసీఎల్ఆర్ పెంపు

ముంబై, నవంబర్ 11: ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. కానీ, ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని యథాతథంగా ఉంచిన బ్యాంక్..మిగతా రుణాలపై రేట్లను సవరించింది. నెల కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం నుంచి 8.30 శాతానికి పెంచిన బ్యాంక్..మూడు నెలల రుణాలపై రేట్లను 8.35 శాతం నుంచి 8.40 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేట్లను కూడా 8.45 శాతం నుంచి 8.55 శాతానికి సవరించింది. అలాగే అత్యధిక మంది తీసుకునే ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీ రేటు 5 బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణ రేటు 8.70 శాతం నుంచి 8.75 శాతానికి పెంచింది. పెరిగిన వడ్డీరేట్లు ఆదివారం నుంచి అమల్లోకొస్తాయి.

హెల్త్‌కేర్ స్టార్టప్‌లకు టీ హబ్ ప్రోత్సాహం

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): వైద్య, ఆరోగ్య రంగంలో సరికొత్త స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకుగాను అటల్ ఇన్నోవేషన్ సెంటర్‌తో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీ హబ్ నిర్వాహకులు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మెడికల్ రీసెర్చ్‌లో పరిశోధనలు చేసి, ఉత్పత్తులు తయారు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు నాల్గో విడతలో భాగంగా ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. టెక్నాలజీ స్టార్టప్‌ల కొత్త ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌తో కలిసి మూడు విడతలుగా ప్రోత్సాహక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ఔత్సాహికులు మరిన్ని వివరాలకు (https://bit.ly/3supCfM)లో సంప్రదించాలని టీ హబ్ సూచించింది.

టాప్‌గేర్‌లో మారుతి

అత్యధికంగా అమ్ముడైన టాప్-10 మాడళ్లలో 6 సంస్థవే

న్యూఢిల్లీ, నవంబర్ 11: కార్ల విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. ప్రస్తుత పండుగ సీజన్‌లో వాహనాలను ఎగబడి కొనుగోళ్లు జరుపుతున్నారు. ప్రతి కుటుంబంలో కారు ప్రతిష్ఠాత్మకంగా మారడం, రవాణా చార్జీలు గణనీయంగా పెరుగుతుండటంతో సొంత వాహనాలకు మొగ్గుచూపుతున్నారు. దీంతో దేశీయ ఆటోమొబైల్ సంస్థల వాహన అమ్మకాలు ప్రతినెల పెరుగుతున్నాయి. అక్టోబర్ నెలలోనూ దేశీయంగా అమ్ముడైన తొలి పది వాహనాల్లో మారుతికి చెందిన ఆరు మాడళ్లకు చోటు లభించింది. ఈ జాబితాలో టాటాకు చెందిన రెండు మాడళ్లు ఉండగా, మహీంద్రా, హ్యుందాయ్‌లకు చెందిన చెరో మాడల్‌కు చోటు దక్కింది. ఈ జాబితాలో మహీంద్రాకు చెందిన స్కార్పియో చోటు లభించడం ఇదే తొలిసారి.

హ్యుందాయ్ క్రెటా:

గత నెలలో అమ్ముడైన టాప్-10 జాబితాల్లో హ్యుందాయ్‌కి చెందిన క్రెటా చివరి స్థానంలో నిలిచింది. 13,077 యూనిట్లు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది అమ్ముడైన 11,800 యూనిట్లతో పోలిస్తే 10 శాతం పెరిగాయి. హ్యుందాయ్‌కు చెందిన వాహనాల్లో అత్యధికంగా అమ్ముడవుతున్న వాహనం ఇదే కావడం విశేషం.

మహీంద్రా స్కార్పియో:

మహీంద్రాకు చెందిన అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్‌యూవీ మాడల్ స్కార్పియోకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభించింది. గత నెలలో 13,578 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఏడాది క్రితం అమ్ముడైన 7,438 యూనిట్లతో పోలిస్తే 83 శాతం అధికం.

మారుతి ఎర్టిగా:

ఎర్టిగాకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభించింది. గత నెలలో 14,209 యూనిట్లు అమ్ముడయ్యాయి. సెప్టెంబర్‌లో నమోదైనదాంతో పోలిస్తే 5 శాతం పెరుగగా, ఏడాది క్రితం ఇదే నెలలో నమోదైన 10,494 యూనిట్ల కంటే 35 శాతం అధికం.

మారుతి వ్యాగన్‌ఆర్:

వ్యాగన్‌ఆర్‌ను కొనుగోలుదారులు ఎగబడి కొంటున్నారు. కుటుంబ అవసరాలకు ఉపయోగపడే విధంగా డిజైన్ చేయడంతోపాటు సీఎన్‌జీలో కూడా లభించడంతో గత నెలలో ఏకంగా 22 వేల యూనిట్లు అమ్ముడై టాప్-10 జాబితాలో తొలి స్థానంలో నిలిచింది. క్రితం ఏడాది కంటే అమ్మకాల్లో 23 శాతం పెరుగుదల కనిపించింది.

అక్టోబర్‌లో అత్యధికంగా అమ్ముడైన వాహనాలు

మాడల్	2023	2022	వృద్ధి (%)
వ్యాగన్‌ఆర్	22,080	17,945	23
స్విఫ్ట్	20,598	17,231	20
నెక్సాన్	16,887	15,325	10.2
బాలెనో	16,594	18,417	-9.9
బ్రెజ్జా	16,050	9,941	61
పంచ్	15,317	10,982	39
డిజైర్	14,699	13,880	5.9
ఎర్టిగా	14,209	13,528	5
స్కార్పియో	13,578	7,438	83
క్రెటా	13,077	11,800	10

బీఎస్ఈ లాభం 118 కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 11: దేశంలో అతి పెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఒకటైన బీఎస్ఈ నికర లాభంలో నాలుగింతలు పెరిగింది. సెప్టెంబర్ త్రైమాసికానికిగాను కంపెనీ నికర లాభం నాలుగింతలు పెరిగి రూ.118.4 కోట్లకు చేరుకున్నది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.29.4 కోట్లుగా నమోదైంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 53 శాతం ఎగబాకి రూ.240 కోట్ల నుంచి రూ.367 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. గత త్రైమాసికంలో సంస్థ రోజువారి టర్నోవర్ రూ. 5,922 కోట్లుగా నమోదైనట్టు వెల్లడించారు.

ఫ్రాంటియర్ ఫ్లాగ్‌షిప్ స్టోర్

హైదరాబాద్, నవంబర్ 11: సంప్రదాయ దుస్తుల విక్రయ సంస్థ ఫ్రాంటియర్ రాస్.. హైదరాబాద్‌లో తన గ్రాండ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించింది. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో కొత్తదనం కోరుకుంటున్నవారికి అన్ని రకాల దుస్తులు లభించనున్నాయి.

ములుగు జిల్లా మంగపేటలో కన్నీరు పెట్టుకొంటున్న తాటి కృష్ణ

బీజేపీకి గిరిజన నేత తాటి కృష్ణ రాజీనామా

- ములుగు టికెట్ ఇస్తామని నమ్మించి మోసం
- అనుచరులతో కలిసి మీడియా ముందు ప్రకటన

మంగపేట, నవంబర్ 11: ములుగు జిల్లా మంగపేటకు చెందిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఆయన.. 150 మంది అనుచరులతో కలిసి శనివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. మూడేండ్ల నుంచి ములుగు నియోజకవర్గంలోని పల్లెపల్లెనా బీజేపీని బలోపేతం చేశానని తెలిపారు. ములుగు టికెట్ తనకే ఇప్పిస్తామని పార్టీ అగ్రనేతలు లక్ష్మణ్, గరికపాటి మోహన్‌రావు ఆశ చూపి బీజేపీలో చేర్పించినట్టు వాపోయారు. టికెట్ రాకపోవడంతో తీవ్ర మనస్తాపంలో ఉన్న తనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గానీ, మరే ఇతర నాయకుడు గానీ కనీసం ఫోన్ కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న వారి నిర్ణయం మేరకు బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. అనుచరులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తానని కృష్ణ వివరించారు. ఈ సమావేశంలో బీజేపీకి చెందిన వివిధ విభాగాల నాయకులు అల్లె జనార్దన్, కొండూరు నరేశ్, గద్దల రఘు, గూడబోయిన సురేశ్, నరేందర్, రతన్‌సింగ్, నారాయణ, లొంకరాజు, హరిబాబు, తిరుమల్, శేఖర్, భాస్కర్, సావిత్రి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ తప్పుడు ప్రకటనలను నిలిపివేయండి

- ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు
- సానుకూలంగా స్పందించిన అధికారులు
- న్యూస్ చానళ్లకు సీఈవో లోకేశ్‌కుమార్ లేఖ

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): టీవీ చానళ్లలో బీఆర్ఎస్‌తోపాటు సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, ప్రకటనలను నిలిపివేయాలంటూ ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. మీడియా సర్టిఫికేషన్ మోడల్ కోడ్ (ఎంసీఎంసీ) నుంచి అనుమతి తీసుకోకుండా అభ్యంతరకరమైన రీతిలో ఈ ప్రకటనలను రూపొందించారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు వివరించారు. ఆ ప్రకటనలు ఎన్నికల నియామవళికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ఫిర్యాదుతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తన అధికారిక ఫేస్‌బుక్ పేజీ నుంచి కొన్ని ప్రకటలను తొలగించినప్పటికీ టీవీ చానళ్లలో ఇంకా ప్రసారం అవుతున్నాయని తెలిపారు. వాటిని కూడా వెంటనే నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై ఎన్నికల అధికారులు సానుకూలంగా స్పందించింది. ఎంసీఎంసీ అనుమతి లేకుండా రూపొందించిన ప్రకటనల ప్రసారాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఎంసీఎంసీ అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు మీడియాలో రాజకీయ ప్రకటనలు చేయడానికి విల్లేదని అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన న్యూస్ చానళ్లకు లేఖ రాశారు. కాంగ్రెస్ రూపొందించిన ప్రకటనలను ఆ లేఖకు జత చేశారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

దీపావళి శుభాకాంక్షలతో...
"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో
TM, Estd:1995
గౌడ, ఈడిగ, శెట్టిబలిజ
1st/2nd, దేశ/విదేశీ సంబంధాలకై
సం॥ లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd.
Late: S. శారదా గౌడ్, వ్యవస్థాపకురాలు
S. రాములు గౌడ్ ✆ 8790690309

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'9", MBBS, MD Doctor, 2L P/M, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'11", MBBS, PG, Doctor, 30 Cr. ప్రాపర్టీ గల వరుడికి Any PG వధువు కావలెను. 7207930999

★కమ్మ:32 Yrs, 6Feet, MBBS, MS, Doctor, 1.75L P/M గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:29 Yrs, 5'11", MBBS, PG Completed గల Doctor వరుడికి తగిన MD Doctor వధువు కావలెను. 9248064777

★మున్నూరుకాపు:28 Yrs, 5'9", MBBS, MS, Final Year, 25 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన MS చేసిన వధువు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:31 Yrs, 5'8", MBBS, DNB, Doctor గల వరుడికి తగిన Doctor వధువు కావలెను. 9030315599

★ముదిరాజ్:30 Yrs, 5'9", MBBS MS, General Surgeon, Doctor గల వరుడుకి తగిన Doctor వధువు కావలెను. 7207930999

★గౌడ్స్: 37 Yrs, 5'8", MBBS Doctor (Central Govt), 1.52 L P/M గల వరుడికి తగిన వుధువు కావలెను. 9248064777

★మాల(హిందూ): 30 Yrs, 5'9", MBBS, MD, DM గల వరుడికి Doctor 1.20L PM గల వరునికి తగిన Doctor వుధువు కావలెను. 9701960229

★2nd MATCH (CASTE NO BAR):33 Yrs, 5'11", MBBS, DNB, Doctor, Hyd, 30L P/A గల వరుడికి తగిన Doctor వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'4", MBBS, MS (Gynic) Doctor గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:27 Yrs, 5'4", MBBS, MD (General Medicine) గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి: 32 Yrs, 5'8", MBBS, MD, Doctor, 1.50L P/M, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన Doctor వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:29 Yrs, 5'5", MBBS, PG Doctor 2L P/M గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★కమ్మ: 27 Yrs, 5'5", MBBS, MD (GM) IInd Year, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన Doctor వరుడు కావలెను. 9246960888

★కాపు:25 Yrs, 5'2", MBBS MD, Doctor, వధువుకి తగిన Doctor వరుడు కావలెను. 7207930999

★కాపు:31 Yrs, 5'4", MBBS, MD, Doctor, 20 L P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★శ్రీవైష్ణవ (BC-D):28 Yrs, 5'4", MBBS, MD, DM (Super Speciality) Doctor గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★మున్నూరు కాపు: 30 Yrs, 5'3", MBBS, MS (Gold Medalist), Govt. Doctor గల వధువుకి తగిన Doctor వరుడు కావలెను. 9246960888

★మాల (హిందూ): 34 Yrs, MBBS, MD (Gynic) Doctor, 2L P/M గల వధువుకి తగిన Doctor వరుడు కావలెను. 9030315599

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

★ప్రీ రిజిస్ట్రేషన్, బ్రాహ్మణ మరియు అన్ని కులాల వధూవరులు, SWE, Govt., Doctors, MNC Matches, Late Marriage & 2nd Matchesకై సంప్ర. Ph:9704656103 (9533608887 WhatsApp)

వధువు కావలెను

★ రెడ్డి/లేట్ మ్యారేజ్/34 Yrs/నెలకు లక్ష రూపాయల ఆదాయం. HYDలో సొంత ఇల్లు. కోట్ల ప్రాపర్టీగల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో OK. కుల, కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్ ఫోన్: 7989079290

★ రెడ్డి: 5'6",29 సం. MBA (మేనేజర్) జాబ్, Well Settled, ప్రాపర్టీ 2 ఎకరాలు (హైదరాబాద్‌లో సొంత ఇల్లు) గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్ర: 7660099850

★ గౌడ్స్: 1996, 5'5", సాఫ్ట్‌వేర్ అబ్బాయికి తిరుమలగిరి, సూర్యాపేట, నల్లగొండ, హైదరాబాదులో జాబ్ చేసే అమ్మాయి కావాలి. రమ గుణిగంటి ఫోన్:8466806306

★మాదిగ Rtd. 10వేలు, 63 వ॥, 5'8 ఒంటరి ఉమ్మడి Wgl, HNK సిటీస్ వారు Rtd. 60 వ॥ పై ఉద్యోగిణి, బ్రాడ్ మైండెడ్ ఒంటరి మహిళా కావలెను. CNB. # 7913900243

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
8096677819

www.avinashreddy.com

రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, Road No.3, Banjara Hills, Hyd.
Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com
93933 11818

వధువు కావలెను

★ Reddy New York, BE, MS, 27, 6'1", 100 Crores, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy BE, MS, 6', Data Analyst, 80 K, 25 Crores, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Atlanta, BE, MS, 29, 6', Engineer, 110K, H1, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Dallas, BE, MS, 29, 6'1", Software Developer, 140K, H1. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy BE, MS, 29, 5'8", Sr. SWE, 160 K, 30 Crores, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy BE, MBA, 29, 5'8", Sr Analyst, 31 L P/A, Hyderabad, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy MBBS, MD, 26, 5'11", PG Doctor, Hyd, Rich Family. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Citizen, BS, 28, 5'10", Cloud Architect, 20 Crores, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy California, BE, MS, 30, 5' 11", SWE, 138K, H1, 10 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

వరుడు కావలెను

★ Reddy Govt, MBA, 27, 5'3", 18 L P/A, 18 Crores, Hyderabad. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Business, MBA, 26, 5'3", Hyderabad, Rich Family, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy California, BE, MS, 26, 5'6", SWE, 130K, H1, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy BDS, MDS, 28, 5'8", Dental Doctor, 20 Crores, Hyd, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Dallas, BE, MS, 24, 5'4", 100 Crores, H1, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Florida, BE, MS, 28, 5'6", SWE, 120 K, H1, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

D.V. Koti Reddy

www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
తెలంగాణ రెడ్డి వివాహ సంబంధాలకు సంప్రదించండి
690, Road No-3, BanjaraHills HYDERABAD
98480 11818

★ Reddy BE, 29, 5'11", Data Engineer, 13 L P/A, Hyd, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Dallas, BE (NIT), MS, 30, 5'9", Data Engineer, 10 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Bengaluru, BE (NIT), MBA (IIM), 32, 5'10", 34 L P/A, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy Divorce Business, MBBS, MS, 36, 6', 100 Crores, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 9393311818 www.avinashreddy.com

★ Reddy UK BE, MBA, 26, 5'6", 5 Crores, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy BE, 25, 5'4", SWE, 22 L P/A, 10 Crores, Hyderabad. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy BE, MS, 27, 5'5", Analytics, 50 Crores, H1, USA, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Sanjose, BE, MS, 28, 5'3", Project Engineer, 150K, H1. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy BE, 27, 5' 4", SWE, 10 L P/A, Hyderabad, Rich Family. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Dallas, BE, 27, 5'5", SWE, 120 K, 2 Crores, H1, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Accenture, BE, 26, 5' 3", 6 L P/A, 2 Crores, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com

★ Reddy Seattle, BE, MS, 26, 5'7", SWE, 129 K, 4 Crores, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd.98480 11818 www.avinashreddy.com